# కర్నూలు | నంద్యాల
# వార్త
10 జులై 2025 గురువారం పేజీలు 4


## సుపరిపాలన అందించడం.. సీఎం చంద్రబాబుకే.. సాధ్యం

**– ఎంపీ బస్తిపాటి నాగరాజు**

**హాలహర్వి, జులై09, ప్రభాతవార్త;**
సుపరిపాలన అందించడం సీఎం చంద్రబాబునాయుడుకే సాధ్యమని కర్నూలు ఎంపీ పంచలింగాల నాగరాజు అన్నారు. బుధవారం మండలంలోని క్షేత్రగుడి దగ్గర సుపరిపాలన తొలి అడుగు అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కర్నూలు ఎంపీ పంచలింగాల నాగరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తుందన్నారు. తల్లికి వందనం పథకంలో భాగంగా ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంత మంది పిల్లలకు తల్లికి వందనం పథకం ద్వారా తల్లుల బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ చేయడం జరిగిందన్నారు. అలాగే యేడాదికి మూడు ఉచిత సిలిండర్లు అందించడం జరుగుతుందన్నారు. ఆగస్టు నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ప్రతిఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి ప్రహ్లాద్‌రెడ్డి, రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, హాలహర్వి సర్పంచ్ మల్లికార్జున, టీడీపీ నాయకులు వెంకటేష్, రమేష్, మీనాక్షినాయుడు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశైలం రిజర్వయర్ 3 క్రస్ట్‌గేట్లతో నీటి కొనసాగింపు

**శ్రీశైలంప్రాజెక్టు, జులై09, ప్రభాతవార్త :**
శ్రీశైలం రిజర్వయర్ నుండి 3 క్రస్ట్‌గేట్ల గుండా నీటి విడుదల కొనసాగుతుంది. బుదువారంనాడు ఏపి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు జలాశయం వద్దకు నేరుగా చేరుకోని 4గేట్లను తేరచి దిగువ సాగర్‌కు నీటిని విడుదల చేయడం జరిగింది. ఇటివలి కాలంలో కురిసిన వర్షాల కారణంగా డ్యాంకు ఇన్‌ఫ్లో పెరగడంతో ఎట్టకేలకు జలశయం ఇంజనీర్లు నీటిని విడుదల చేసే ప్రక్రియను ప్రారంబించారు. అయితే గురువారం ఉదయం సమయానికి ఇన్‌ఫ్లోలు కొద్దిమేరకు తగ్గడంతో డ్యాం ఇంజనీర్లు ఒక్క క్రస్ట్‌గేటును మూసివేసారు. అయితే 3 రెడియల్ గేట్లను 10 అడుగల ఎత్తుమేరకు ఉంచి దిగువకు స్పిల్‌వే గుండా 80,646 క్యూసేక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుంది. ఈక్రమంలోనే గురువారం సాయంత్రం 6 గంటల సమయానికి శ్రీశైలం డ్యాం నీటిమట్టం 882.40 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 215.1205 టియంసిలుగా ఉంది. ఎగువ పరివాహక ప్రాంతమైన జూరాల నుండి స్పిల్‌వే గుండా 94,878 క్యూసేక్కుల నీరు, విధ్యుత్ ఉత్పత్తి గుండా 28,658 క్యూసేక్కుల నీరు, సుంకేసుల నుండి 57,515 క్యూసేక్కుల నీరు ఇన్‌ఫ్లోగా శ్రీశైలం డ్యాంకు వచ్చిచేరుతుంది. కాగా శ్రీశైలం కుడిగట్టు జలవిధ్యుత్ కేంద్రం నుండి ఉత్పత్తి అనంతరం 31,978 క్యూసేక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుంది. అదే విధంగా ఎడమగట్టు విధ్యుత్ కేంద్రం నుండి ఉత్పత్తి అనంతరం 35,315 క్యూసేక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుంది. రెండు జలవిధ్యుత్ కేంద్రాల్లో ఉత్పత్తి కొనసాగిస్తున్నారు.



## కాంగ్రెస్‌లో.. కుమ్ములాట..!

- కర్నూలు డిసిసి పీఠంపై మల్లాగుల్లాలు
- అర్హులకు మొండిచేయి.. అనుచరులకే పట్టం..!
- జిల్లాలో రోజురోజుకు బలహీన పడుతున్న కాంగ్రెస్





**దశాబ్దాల ఘన చరిత్ర కలిగిన.. కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లాలో నీరసించిపోతుంది.. రాష్ట్ర విభజనతో పడిపోయిన ఆ పార్టీ కొంచమైనా పుంజుకుంటుందనే ఆశలు అడియాసలే అవుతున్నాయి. కర్నూలు జిల్లాలో మరి వెనుకబడి పోతుంది. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని నియమించడంలో ఆరు నెలల జాప్యం జరిగింది. ఇప్పటికీ డిసిసి అధ్యక్ష పీఠం ఎవరికి దక్కుతుందా.. అనే విషయం సస్పెన్స్ గానే ఉంది. మరి ఆ పీఠం దక్కేది కష్టపడి పార్టీలో పనిచేసే వారికా.. డబ్బుతో హంగామా చేసేవారికా... లేక బడా నాయకుల నుంచి పైరవీలు చేసుకునే వారికా.. అనేది ఆసక్తి కరం..**

**కర్నూలు, జూలై 09, ప్రభాతవార్త :**
కాంగ్రెస్ పార్టీకి కర్నూలు జిల్లా కంచుకోట అనేది గత వైభవం. రాష్ట్ర విభజనలో చేసిన పొరపాటు కారణంగా ఆ పార్టీ పూర్తిగా బలహీన పడింది. ఇప్పటికి రాష్ట్ర విభజన జరిగి దశాబ్ద కాలం అయ్యింది. ఇప్పటికైనా పార్టీ పుంజుకుంటుందా అని విషయం సమాధానం లేని భేతాళ ప్రశ్నగా మారిపోయింది. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న రాజకీయ పరిస్థితులతో ప్రజలు సైతం విసిగిపోయారని చెప్పవచ్చు. అటు తెలుగుదేశం పార్టీ ఇటు వైసిపి పార్టీలు పోటాపోటీగా నువ్వా నేనా అని కొట్టుకుంటున్న నేపథ్యంలో... మరో పార్టీకి అవకాశం ఇచ్చే పరిస్థితి ఉంది. అయితే ఆ పరిస్థితి భారతీయ జనతా పార్టీ సొమ్ము చేసుకునేందుకు రాష్ట్రంలో పాగా వేసింది. మరోపక్క పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ సైతం నేను ఉన్నానంటూ కూటమిలో రాజ్యమేలుతోంది. ఇలా నాలుగు పార్టీలు ఎవరి ప్రాబల్యం వారు పెంచుకునేందుకు నానా పాట్లు పడుతున్నారు. ఇదే క్రమంలో కాంగ్రెస్ పార్టీ సైతం వారితో పోటీగా వెళ్లే పరిస్థితులు ప్రజల్లో కనిపిస్తున్నాయి. ప్రజల్లో స్థానిక పార్టీలపై ఉన్న వ్యతిరేకతను కాంగ్రెస్ క్యాష్ చేసుకునే పరిస్థితి ఉంది అయితే నిర్మొహ మాటంగా చెప్పాలంటే అసలు కాంగ్రెస్ పార్టీ రేసులోనే లేదు అని చెప్పవచ్చు. అందుకు పార్టీకి సరైన కార్యాచరణ... బలమైన నాయకత్వం.. లేకపోవడమే కారణం. అంతకుమించి అధికార పార్టీ చేస్తున్న పథకాలు ... ప్రజలకు జరుగుతున్న నష్టం పై... పోరాటాలు నామ మాత్రంగానే చేస్తున్నారు. ఎప్పుడో ఒకసారి మేము ఉన్నామంటూ ధర్నాలు, ర్యాలీలు చేయడం... తర్వాత ఎక్కడి వారు అక్కడ గప్ చుప్ అనే విధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజల్లో కనిపించడమే లేదు. ఈ పరిస్థితులు కర్నూలు జిల్లాలో పార్టీని మరింత బలహీనపరి చాయని చెప్పవచ్చు.
కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పీఠం గత ఆరు నెలలుగా ఖాళీగా ఉంది. డిసిసి అధ్యక్ష పదవి అడిగే కొందరు నాయకులపై అధిష్టానానికి సుముఖత లేదు. అధిష్టానం ఆశీస్సులు ఉన్న నాయకులు డిసిసి అధ్యక్ష పదవి తీసుకోవడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారు. దీంతో కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి ఖాళీగానే ఉండిపోయింది. డిసిసి పదవి అలంకరించేవారు పార్టీ వ్యవహారాలకు.. సొంతంగా ఖర్చు పెట్టగలిగే ఆర్థికస్థితి, స్థాయి ఉండాలన్న షరతు ఉందని తెలుస్తోంది. ఆ షరతు మేరకే కొందరు అధ్యక్ష స్థానానికి డిస్ క్వాలిఫై అయినట్లు సమాచారం. దీంతో ఆపదవి దక్కించుకునేందుకు వర్గాలుగా విడిపోయి.. కుస్తీలు పడుతున్నారు. ఈ మధ్యకాలంలో కోడుమూరు మాజీ ఎమ్మెల్యే మురళి డిసిసి అధ్యక్షుడిగా పనిచేశాడు. ఆయనపై పలు అభియోగాలు రావడంతో ఆయనను ఆ ఆస్థానం నుంచి తొలగించారు. అదే క్రమంలో ఆయన కాంగ్రెస్ పార్టీని వీడి భారతీయ జనతా పార్టీలోకి వెళ్లిపో యారు. అప్పటి నుంచి డిసిసి పదవి ఖాళీగా ఉంది అయితే గత ఎన్నికల్లో ఎంపీ స్థానానికి పోటీ చేసిన నరసింహులు యాదవ్ ఆ స్థానానికి సరిపోతారు అనే వాదన ఉంది. అయితే..

• వివరాలు 2లో

## విద్యుత్ ప్రవేటికరణ వద్దు

**: విద్యుత్ జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా**

**కర్నూలు, జూలై 10, ప్రభాతవార్త :**
కోడ్స్ రద్దు, సంస్కరణాల పేరుతో విద్యుత్ సంస్థలను ప్రయివేట్ వ్యక్తుల పరం చేయడాన్ని నిరసిస్తూ కర్నూలు నగరంలో ధర్నా నిర్వహించారు. దేశవ్యాప్తంగా చేపట్టిన సమ్మెఖి లో భాగంగా రాష్ట్ర విద్యుత్ జేఏసీ పిలుపు మేరకు, కర్నూలు 132 కేవీ సబ్‌స్టేషన్ ఆవరణము లో కర్నూల్ విద్యుత్ జేఏసీ ఛైర్మెన్ సతీష్ ఆధ్వర్యం లో పెద్ద ఎత్తున మధ్యాహ్న భోజన విరామం సమయం లో ఖిధర్నాఖి చేపట్టారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఇంజనీర్స్, కార్మికులు, ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు, ఒప్పంద కార్మికులు పాల్గొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చర్యలను నిరశిస్తూ, వ్యతిరేకిస్తూ ధర్నాలో పాల్గొని తమ గళాన్ని వినిపించడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన భాస్కర్ రావు, గంగన్న దారు, శివకుమార్ , బెళగల్ ఉసేని మరియు యితర నాయకులు యిప్పటికే ఉత్తరప్రదేశ్, చండీఘర్, చత్తీస్గర్ జలాంటి రాష్ట్రాలలో విద్యుత్ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు అమ్మడం ద్వారా ఆ రాష్ట్ర ప్రభుత్వాలు ఒక అడుగు ముందుకు వేశాయని, అక్కడి విద్యుత్ ఉద్యోగులు రోడ్డెక్కి ఉద్యమాలు చేస్తున్నందున కొంత ఆగిందని, వారికి మద్దతుగా దేశవ్యాప్తంగా ఈ రోజు నిరసన కార్యక్రమాలు చేపట్టతం జరిగినదని తెలిపినారు. మన విద్యుత్ సంస్థలను కాపాడుకోవడానికి భవిష్యత్తు లో జరుగు ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని పిలుపినిచ్చారు. ఈ కార్యక్రమం లో 327 రీజనల్ కార్యదర్శి దామ్లు నాయక్, పవర్ డిప్లొమా అసోషియేషన్ బాధ్యులు శంకర్, బహుజన విద్యుత్ ఉద్యోగ నాయకులు పి.సుభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## చట్టాలు ఎన్ని వచ్చినా.. అమలుకు.. అలసత్వం..!

**: ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘన**
**: చరవాణిలతో యువత డ్రైవింగ్**
**: వాహనం నడిపితే హీరోయిజం..!**

**చట్టాలు ఎన్ని వచ్చినా.. అవి అమలుకు నోచుకోక నిష్ప్రయోజనం అవుతున్నాయి. నిర్దేశించిన లక్ష్యలు సాధించలేక పోతున్నాయి సమాజంలో రవాణా చాల ముఖ్యమైనది. ఇందులో కీలకం వాహనాలదే . ఒక చోటి నుండి మరో చోటికి వెళ్ళడానికి "వాహనం లేనిదే సాధ్యంకాదు. వాహనాల రాకపోకలతో ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం అవుతుంది. రద్దీలను క్రమబద్ధీకరించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు చట్టాలను సవరణలు చేస్తు అమలులోకి తెస్తున్నాయి. అయితే అవి పూర్తిగా సఫలం కావటం లేదు...**





**కర్నూలు ,జులై09, ప్రభాతవార్త ప్రతినిది :**
ఇటీవల ప్రభుత్వం కొత్త మోటారు వాహనం చట్టం అమలులోకి తీసుక వచ్చింది.. 1988లో చట్టానికి 2019లో సవరణలు చేసింది. సవరణ చట్టాన్ని ఆంధ్రప్రదేశ్లో గత మార్చి నుండి అమలవుతుంది . ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు భారీ జరిమానాలు విధించాలని దీని ప్రధానోద్దేశ్యం . ట్రాన్స్పోర్ట్ , ట్రాఫిక్ పోలీసుల సమన్వయంతో చట్టం అమలవుతుంది. కర్నూలు జిల్లాలో దాదాపు 17లక్షలకు పై బడి అన్ని రకాల వాహనాలు ఉన్నాయి. ట్రాఫిక్ నిబంధనలు అన్నీ వాహనాలకు వర్తిస్తాయి. నిబంధనలు అతిక్రమిస్తే భారీ జరిమానాలు చట్ట ప్రకారం విధిస్తోంది. సెల్ ఫోన్ మాట్లాడుతూ.. డ్రైవింగ్ చేస్తే రూ 10 వేల వరకు జరిమానా విధిస్తారు. అలాగే డ్రైవింగ్ లైసెన్సు..

• వివరాలు 2లో

## అభివృద్ధి విజన్ యాక్షన్ ప్లాన్ అమలుపై అధికారులు దృష్టి సారించండి

**: జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**


**నంద్యాల, జూలై 9,ప్రభాతవార్తప్రతినిధి:**
స్వర్ణాంధ్ర2047 విజన్ అమలులో భాగంగా జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్ లో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు విశేష కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ ఎస్ హాల్ నందు కలెక్టర్ అధ్యక్షతన స్వర్ణాంధ్ర2047 నియోజక వర్గ విజన్ యాక్షన్ ప్లాన్, జీరో పావర్టీ పి 4 మార్గదర్శి బంగారు కుటుంబం మోడల్ సర్వే పై జిల్లా, నియోజక వర్గ యాక్షన్ ప్లాన్ టీములు, ఎమినెంట్ పర్సన్స్, నియోజక వర్గ ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఇండస్ట్రీ, పంచాయతీ శాఖ, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి కోసం విద్యా, వ్యవసాయం, పాడిపరిశ్రమాభివృద్ధి, అలాగే వివిధ రంగాలలో దృష్టి సారించాల్సిన తీసుకోవాల్సిన చర్యలపై ఎమినెంట్ ప్రతినిధులు సమావేశంలో చర్చించి పలు సూచనలు సలహాలు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్




మాట్లాడుతూ....స్వర్ణాంధ్ర2047 విజన్ సాకారానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే రాజకీయ నాయకులు, అధికారులు, ప్రజలు భాగస్వామ్యమై గ్రామస్థాయి నుండి పట్టణ స్థాయి వరకు చేయి చేయి కలిపి పనిచేస్తే తప్పకుండా స్వర్ణాంధ్ర2047 విజన్ సాధ్యమవుతుందన్నారు. పి4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్) మోడల్ సర్వేను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరుగుతోందని, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలను గుర్తించేందుకు ఈ సర్వే చేపట్టడం జరుగుతోందన్నారు. పేదరికంతో దిగువన ఉన్న కుటుంబాలను బంగారు కుటుంబముగా భావిస్తూ వారికి చేయూతనిచ్చే వారిని మార్గదర్శులుగా గుర్తింపునిస్తూ ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఐదు లక్షల బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా ప్రభుత్వం కార్యాచరణ నిర్దేశించిందని ఈ దిశగా మన జిల్లాలో బంగారు కుటుంబాలను దత్తత తీసుకునే కార్యక్రమం మరింత వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో గుర్తించిన బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు మార్గదర్శుల ఎంపిక ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మన జిల్లాలో వివిధ రంగాలలో సంపద సృష్టించేందుకు అనేక వనరులు ఉన్నాయని వీటినివిని యోగించుకొని సంపద సృష్టించే ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గాల స్పెషల్ ఆఫీసర్లు వారి ప్రాంతంలో ఉండే వనరులు వాటి వల్ల ఎలా సంపాద సృష్టించాలి అనే అంశాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సీపీఓ వేణుగోపాల్, ఆర్డిఓలు సి విశ్వనాథ్, నరసింహులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చేప ఎదుగుదలను.. చిదిమేస్తున్న .. గంగ పుత్రులు..!?

**: చేపల వేట నిషేదం నోటిసులకు తూట్లు..?**
**: మత్స్యశాఖ రైడింగులు చేసిన షరా మామూలేనా..!**



**శ్రీశైలంప్రాజెక్టు, జులై09, ప్రభాతవార్త :**
గంగమ్మ వడిలో ఈ మాసంలో చేపలవేట నిషేదమా..? మత్స్యశాఖ గంగపుత్రులకు నిషేదాజ్ఞలు, నోటిసులు జారి చేసిందా..? చేపల ఎదుగుదలకు సంబందింతశాఖ చర ్యలు చేప్టటిందా..? నోటిసుల జారిపై గంగపుత్రులు పాటిస్తునా ్నరా..? చేపల వేట నిలుపుదల చేసినట్లేనా..? చేపల విక్రయాలు లింగాలగట్టు గ్రామంలో నిలిచినట్లేనా..? అధికారుల మాట తూచా తప్పకుండా పాటిస్తున్నట్లేనా..?
ఈ ప్రశ్నలన్నింటికి సమాదానం దోరకాల్సి ఉంది. నంద్యాల జిల్లా శ్రీశైలం నియేజకవర్గం శ్రీశైలం మండలం లింగాలగట్టు గ్రామ మత్స్యకారులు చేపల వేట నిషేదంకు తూట్లు పోడుసు ్తన్నారు. డ్యాం క్రస్ట్‌గేట్లు తేరవడంతో ముందు బాగంనా చేపల వేటను ముమ్మరం చేసారు. ఈ మాసంలో చేప ఎదుగుదలకు గాను ఎటువంటి వేట కొనసాగించరాదని సంబందిత మత్స్యశాఖ అధికారులు గంగ పుత్రులకు నోటిసులు జారి చేసినట్లు విశ్వసీయ సమాచారం. మత్స్యశాఖ అదికారుల నోటిసులను సైతం బేఖాత్‌ర్ చేస్తు చేపల వేట సాగించడంపై పలు అనుమానాలకు తావీస్తుంది. గంగపుత్రులు ఎవరెన్ని నోటిసులు ఇచ్చిన సరే మా వేట కొనసాగేదన్నంతగా యద్ధేచ్ఛగా చేపల విక్రయం జోరుగా చేస్తుడడం లోగుట్టు అంతర్యం ఏమిటన్నది ప్రశ్నర్థాకంగా మారింది. లింగాలగట్టు గ్రామంలోని ఎకంగా 10 నుండి 12 కంపేనిలు వెలసి చాపలు ఇతర ప్రాంతాలకు సాదరణ రోజుల్లో ఎగుమతులు జరుగుతున్నాయి అంటే ఇక వ్యాపారం ఎంతలా కొనసాగుతుందో ఇట్టే అర్దం అవుతుంది. చేపల ఎదుగుదలకు కూడా సమయం ఇయ్యనంతగా చిన్న చిన్న చేప పిల్లలను సైతం వలలు వేస్తు పట్టడం అశ్చర్యనికి గురిచేస్తుంది. లింగాలగట్టు గ్రామం హైదరబాద్ రహదారి మార్గంలో ఉండడంతో గంగపుత్రుల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలు అన్న సామేతలా సాగుతుంది. అదే విధంగా రహదారి పోడవున చేపల విక్రయాలు జరుపుతుండడంతో వాహానాల రద్దితో అంతరాయం కూడా నెలకొంటున్న సంఘటనలు కూడా లేకపోలేదు. మత్యశాఖ వారి మాటను, నోటిసులను పెడచెవిన బెట్టినంతగా గంగపుత్రులు వ్యవహరిస్తున్నారా అన్నంతగా విమర్శలు వెల్లువేత్తుతున్నాయి. లింగాలగట్టు ప్రాంతంలో చేపల వేట నిషేదంపై సంబందింత అదికారులు ఎటువంటి చర్యలకు ఉపక్రమిస్తారో వెచిచూడాల్సి ఉంది.



**మత్స్యశాఖ అధికారి వివరణ:**
చేపలవేట నిషేదం, నోటిసుల జారిపై ఆత్మకూరు అధికారిని ప్రభాతవార్త చరవాణీ ద్వారా వివరణ కొరగా రెండు మార్లు తాము రైడింగ్ చేసి పట్టుకున్నామని తెలిపారు. మన వాళ్లు రైడింగ్ కూడా చేయడం జరుగుతుందని చెప్పారు. అదే విధంగా స్థానిక ఎస్.ఐ కి తెలియపరుస్తాను అని అన్నారు.

## బిఎల్ఓలను కించపరిచిన నంద్యాల ఆర్‌డిఓ

**– విలేకరులపై దురుసుగా ప్రవర్తించిన ఆర్‌డిఓ**





**చాగలమర్రి, జూలై 9, ప్రభాతవార్త :**
మండలకేంద్రమైన చాగలమర్రిలోని వాసవీ కళ్యాణమండపంలో ఇంచార్జి తహశీల్దారు విజయకుమార్ ఆధ్వర్యంలో బిఎల్ఓలకు ఒక రోజు శిక్షణాతరగతులు బుధవారం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి నంద్యాల ఆర్‌డిఓ విశ్వనాథ్ హాజరయ్యారు. ఈ సందర్భగా ఆయన మాస్టర్ ట్రైనర్ సునీల్ బిఎల్ఓలకు శిక్షణకు సంబంధించి సమాచారం సరిగా తెలుపలేదని, ఇందుకేనా ప్రభుత్వం శిక్షణకు ఢిల్లీకి పంపింది అని అతనిని వెటకారంగా మాట్లాడారు. అంతే కాకుండ శిక్షణకు ఆలస్యంగా వచ్చారని, శిక్షణలో మాస్టర్ ట్రైనీ విధి నిర్వహణకు సంబంధించిన శిక్షణకు వివరాలు నమోదు చేసుకోవడానికి డైరీలు, నోటుబుక్స్ తెచ్చుకోని విఆర్ఓలను నంద్యాల ఆర్‌డిఓ విశ్వనాథ్ విద్యార్థుల్లాగా నిలబెట్టి వారికి పొడుపు కథలు చెప్పి కించపరిచి శిక్షణా కార్యక్రమాన్ని కొనసాగించకుండ మధ్యలోనే వెళ్లిపోయారు. బిఎల్ఓల శిక్షణా కార్యక్రమానికి న్యూస్ కవరేజ్ కోసం ఇంచార్జి తహశీల్దారు విజయకుమార్ మీడియాను ఆహ్వానించారు. ఈమేరకు వెళ్లిన మీడియా వారిపై విశ్వనాథ్ దురుసుగా ప్రవర్తించారు. ఈ కార్యక్రమం మా సిబ్బందికి సంబంధించినది, మీడియా వారిని ఎవరు ఆహ్వానించారు. మీరు బయటకు వెళ్లండి అంటూ గట్టిగా గదమాయించారు. ఈ అధికారి దురుసుప్రవర్తనపై జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేయనున్నట్లు పాత్రికేయులు తెలిపారు.




# యూరియా కోసం.. రైతుల పాట్లు..!

- దుఖాణాల దగ్గర .. లేదనే సమాధానం..!
- ఇదే .. మాదిరిగానే డి.ఏ.పి ...!!
- ఏడాది నుంచి అందని 17.17.17 ఎరువులు
- ఎరువుల సరఫరాపై.. జిపిఎస్ ట్రాకింగ్‌పై కొరవడిన పర్యవేక్షణ
- ఎరువుల కొరత రానివ్వం
: వ్యవసాయ అధికారి రవిప్రకాష్ వివరణ

**కోడుమూరు,జులై 9, ప్రభాతవార్త :**

ప్రతి ఏటా పంటల సాగు సీజన్ వచ్చిందంటే .. చాలు ఇటు విత్తనాల డీలర్లు,క్రిమీ సంహారక,అటు ఎరువుల డీలర్లకు పండగే .. పండగనే అనే చెప్పాలి. ఏడాది పాటు వారి వ్యాపారాల లావాదేవీల కంటే ఒక్క ఖరీఫ్ సీజన్‌లో సాగించే భారీగా విక్రయాలతో సోమ్ముచేసుకోవడం సర్వసాధరణంగా వస్తున్న విషయమే. అందుకే వారనుకున్న సీజన్ రావడంతో వాటిని అదునుగా చేసుకున్న విత్తనాల డీలర్లు,ఎరువుల డీలర్లంతా ఎరువులను కొరత సృష్టించి వాటిని బ్లాక్‌లో విక్రయించుకునేందుకు సర్వం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇలా ప్రతి ఏటా ఈ దోపిడీని మూడు పువ్వూలు,ఆరుకాయలుగా సాగించుకుంటున్నట్లు స్పష్టం అవుతున్న విషయం తెలిసిందే. అందుకేనోమో .. వారుకున్న ... టైం రావడంతో వారి దుఖాణాలల్లో రైతులంతా అధికంగా వినియోగించే యూరియా,డి.ఏ.పి ఎరువులను బ్లాక్ చేసి వారంతా ఒకే మాటగా .. లేదనే చెప్పడం గమనార్హం. ఇలా డీలర్లు అవలంభిస్తున్న మోసాలకు రైతులకు అవసరమయ్యే ఎరువులను దొరకకుండా ఆయా గ్రామాల రైతులు ఆరోపిస్తున్నారు. దీంతో గత వారం రోజుల నుంచి రైతులంతా ఎరువుల కోసం పడరాని పాట్లు పడుతున్నారు. కోడుమూరులో ఉండే ఎరువుల దుఖాణాలతో పాటు, మండలంలోని ఆయా గ్రామాలల్లో ఉన్న ఎరువుల దుఖాణాల దగ్గర కూడా ఎరువులు దొరకుండా చేస్తున్నారు. దీంతో వాటి కోసం కోడుమూరులో లభించక పోవడంతో పొరుగు మండలాలను ఆశ్రయించాల్సిన పరిస్తితులు ఏర్పడుతున్నాయి. మరి కొంత మంది రైతులు ఉదయం నుంచి సాయంత్రం వరకు యూరియా కోసం డీలర్ల దుఖాణాల దగ్గరే వేచి ఉన్నా ఎరువులు దొరకక పోవడంతో నిరుత్సాహంతో వెనుతిరిగి పోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇది ఇలా ఉంటే రైతులకు అవసరమయ్యే యూరియా,డిఏపి దొరకపోవడంతో గత ఏడాది నుంచి 17.17.17 ఎరువుకూడా లభించడం లేదని రైతులు వాపోతున్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌లో అనుకూలించిన వానలకు కోడుమూరు మండలంలో రైతులంతా విస్తారంగా పంటల సాగు చేసుకున్న వారికి అవసరమయ్యే ఎరువులు దొరక పోతే తమ గోడును ఎవరికీ విన్నవించాలని గగ్గోలు పెడుతున్నారు. ఈ పంటలపై పెట్టన పెట్టుబడులకు ఆశించిన దిగుబడులు సాధించుకోవాలని గంపెడు ఆశలతో రైతులంతా సాగు చేసుకున్న పంటలకు



ఎరువులు దొరకక పోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై తక్షణమే కూటమి ప్రభుత్వం స్పందించి రైతులకు అవసరమయ్యే ఎరువులను సమృద్ధిగా అందించాలని కోరుతున్నారు.

**ఎరువుల దోపిడిని ఎందుకు అరికట్టడం లేదు :** ప్రతే ఏటా ఎరువుల డీలర్లు చేస్తున్న దోపిడిని ఎందుకు అరికట్టడం లేదని ఆయా గ్రామాల రైతులు వ్యవసాయ అధికారులను ప్రశ్నిస్తున్నారు. అంతే గాక ప్రభుత్వం ప్రతి ఏటా ఎరువుల కంపెనీలకు సరఫరా చేసే వాటికి ఎందుకు జిపిఎస్ ట్రాకింగ్ చేయడం లేదని, ఆ విధానాలు లేక పోవడంతో ఎరువులన్నీ నల్లబజారుకు తరలి పోతున్నాయని వారు ఆరోపిస్తున్నారు. ఇలాంటి వాటిపై పర్యవేక్షించాల్సిన నిఘా సంస్థలు కూడా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నాయని ఆ శాఖలపై అన్నదాత నిప్పులు చెరుగుతోంది.

**ఎరువుల కొరత రానివ్వం :** కోడుమూరు మండలంలో ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసుకున్న రైతులకు ఎరువుల కొరత రానివ్వమని వ్యవసాయ అధికారి రవిప్రకాష్ వివరణ ఇచ్చారు.

# మంచి పనులు చేయడానికి.. ముందుంటా..



: మోకాలు నొప్పి ఉన్నా..పాల్గొన్న కోట్ల

**ప్యాపిలి జూలై9ప్రభాతవార్త:**

ఒక వైపు మోకాలు నొప్పి బాధ.. మరొక వైపు సుపరి పరిపాలన ముందడుగు కార్యక్రమం.. మరొకరు అయితే విశ్రాంతి తీసుకునే వారు. కానీ ప్రజా సేవే ఊపిరిగా దశాబ్దాల కాలంగా ప్రజల చెంత ఉన్న కోట్ల సూర్యుడు మాత్రం ప్రజల వద్దకు వెళ్ళడానికే సిద్ధమై ప్రజా సేవకునిగా నిరూపించుకున్నారు. మండల పరిధిలోని ఏనుగుమర్రి, ప్యాపిలి, పోతుదొడ్డి, మాన్ దొడ్డి, గుడిపాడు గ్రామాలలో బుధవారం సుపరి పరిపాలన ముందడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల కోసం సూపర్ సిక్స్ భాగంగా పథకాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ ప్రతి ఒక్కరూ లబ్ధిదారులు లబ్ధి పొందేలా పని చేస్తామని తెలిపారు.పోతుదొడ్డి గ్రామంలో నీటి సమస్య ఉందని మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వచ్చారు. గోరుకల్లు రిజర్వాయర్ నుండి ఒకటి రెండు నెలల్లో ఇంటింటి కోలాయిల ద్వార పుష్కలంగా నీళ్లు వదులుతామని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికీ ఉచితంగా గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, మెగా డీఎస్సీ, పింఛన్ల పంపిణీ చేశామని స్పష్టం చేశారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తామని ప్రకటించారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను ఇంటికి వెళ్ళి అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని స్పష్టం చేశారు. ప్రజలు సమస్యలను తమ దృష్టికి తీసుకొని వస్తే పరిష్కరిస్తామని తెలిపారు. కోట్ల కుటుంబాన్ని ఆదరిస్తున్న ప్రజల రుణం తీర్చుకోలేనిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ ఛైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, టీడీపీ నాయకులు ఎద్దులదొడ్డి ప్రభాకరరెడ్డి, మైనార్టీ నాయకులు ఖాజా పీరా, రాజ నారాయణ మూర్తి, తోప్పల శ్రీనివాసులు, గొల్ల రామ్మోహన్, నాగేంద్ర, ఎస్ కే.వలీ, కొంగనపల్లి మధు, ప్రిన్సిపాల్ మధు, ప్రతాపరెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు....

# అర్‌అండ్‌బి రోడ్డును అకస్మికంగా తనికీ చేసిన మంత్రి

**నంద్యాల, జూలై 9,ప్రభాతవార్తప్రతినిధి**

శ్రీశైలం సమీపము దోర్నాల వద్ద తోకపల్లి( కుంట) వద్ద మద్య జరుగుతున్న యన్‌హెచ్ 765రహదారి అబివృద్ధి పనులను రాష్ట్ర రోడ్డు భవనాలు, పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డి అకస్మికంగా తనికీ చేశారు. అమరావతిని నుండి శ్రీశైలంకు వస్తున్న మంత్రి బిసి తోకపల్లి వద్ద జరుగుతున్న రోడ్డు పనులను మంగళవారము చెక్ చేశారు అక్కడ హైవేరహదారి అబివృద్ధిపనులకు సంబందించి నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. భూసేకరణ జాప్యం కారణంగా రహదారి అబివృద్ది పనుల్లో జాప్యం జరుగుతున్న పూర్తి చేసే విదముగా చర్యలు చేపట్టాలని అదికారులకు అదేశాలు జారీ చేశారు.

# కప్పెట నాగేశ్వర్‌రెడ్డి మృతిపై కాటసాని విచారం



**బనగానపల్లె, జూలై 9, ప్రభాతవార్తః**

బనగానపల్లె పట్టణంలోని బీసీ కాలనీలో నివాసం ఉంటున్న మండలంలోని ఎర్రగుడి గ్రామానికిచెందిన కప్పెట నాగేశ్వర్‌రెడ్డి గుండెపోటుతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆయన నివాసానికిచేరుకొని కప్పెట నాగేశ్వర్‌రెడ్డి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళ్లు అరి ్పంచారు. అనంతరం మృతుడికుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢసానుభూతి తెలిపారు. ఈయన వెంట వైసీపీ నాయకులు రామసుబ్బారెడ్డి, పాపిరెడ్డి, రామచంద్రారెడ్డి, అమీర్ భాషా, కుమ్మరి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు రిజిష్ట్రేషన్ కేసులో ఐదుగురు అరెస్టు

– పరారిలో మరో ఇద్దరు – కోడుమూరు సి.ఐ తబ్రేజ్

**కోడుమూరు,జులై 9, ప్రభాతవార్త :**

కోడుమూరు పట్టణంలో తప్పుడు రిజిస్ట్రేషన్‌కు పాల్పడిన ఎడుగురిపై కోడుమూరు పోలీసులు కేసునమోదు చేశారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం కోడుమూరు సి.ఐ తబ్రేజ్,ఎస్.ఐ ఎర్రిస్వామిలు స్థానిక పోలీసు స్టేషన్‌లో ముద్దాయిలను అదుపులోకి తీసుకొని వారిని మీడియా ముందుంచారు. ఈ కేసుపై సి.ఐ తబ్రేజ్ మాట్లాడుతూ ఫిర్యాదు దారు కాకే లీలావతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాము నిందుతులను అదుపులోకి తీసుకొని అరెస్టు చేశామన్నారు. ఈ మేరకు కేసుకు సంబందించిన వివరాలను సి.ఐ విలేఖరుల సమావేశంలో వెల్లడించారు. కాకే లీలావతి కుటుంబానికి చెందిన వారి పేర్ల మీద ఉన్న ఐదు సెంట్ల స్థలం దార్లు చనిపోయారు. దాదాపు దశాబ్ధ కాలం తరువాత ఆ స్థలం వారసులు వారికున్న స్థలంను పరిశీలించేందుకు కాకే లీలావతి రాగా ఆ విషయాన్ని గమనించిన అక్కడే కొలిమి పని చేస్తున్న రాజోలి రామగిడ్డయ్య,నల్లబోతుల మద్దిలేటి అనే ఇద్దరు వ్యక్తులు వారి దగ్గరకు వచ్చి ఆ స్థలం తాము కొన్నామని వాదించారు. అంతే గాక ఆమెను భయభ్రాంతులకు గురి చేశారు. దీంతో ఆ మహిళ న్యాయం కోసం స్థానిక పోలీసులను ఆశ్రయించారు. ఈ కేసుపై విచారణ చేపట్టిన పోలీసులకు పలు ఆసక్తి కరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ స్థలంకు చెందిన వారిపేర్ల మీద ఉన్న వారు చనిపోయినా వారు బతికే ఉన్నారని నమ్మబలికి చనిపోయిన వారి పేర్లను ఉపయోగించి వారితో తప్పుడు రిజిష్టర్ చేయించుకున్న బాగోతాన్ని పోలీసులు బయటపెట్టారు. దీనిపై పోలీసులు లోతుగా విచారణ చేపట్టగా ఈ స్థలంపై మోసాలకు పాల్పడిన కల్లపారి సోమేష్,బోయ మధు,రాజోలి రామగిడ్డయ్య,బోయ నారాయణ,విష్ణు అనే వ్యక్తులు ముకుమ్మడిగా గత 2023లో ఆ ప్లాట్‌ను ఇద్దరు వ్యక్తులపై రిజిష్టర్ చేయించి ఆ స్థలాన్ని విక్రయించి 18 లక్షల రూపాయలను సొమ్ము చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ విధంగా చేసిన మోసంపై విచారణ చేసి వాస్తవాలు వెలుగులోకి రాబట్టి వారిపై కేసులు నమోదు చేశారు. ఈ మేరకు కేసుకు సంబంధించిన పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి ఏడుగురిలో ఐదు మందిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపుతున్నట్లు సి.ఐ తెలిపారు. ఇంకా ఈ కేసుకు సంబంధించిన ఇద్దరు నిందుతులు పరారిలో ఉన్నారని వివరించారు.



# బసాపురం ఎస్ఎస్ ట్యాంకుకు శాశ్వత పరిష్కారం చూపుతాం.

: ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి

**ఆదోని రూరల్ జూలై 9 ప్రభాతవార్త.**

బసాపురం ఎస్ఎస్ ట్యాంకుకు శాశ్వత పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే పార్థసారథి తెలిపారు. బుధవారం విజయవాడ నుంచి వచ్చినటువంటి చీఫ్ ఇంజనీర్ల బృందంతో కలిసి ఆదోని సమ్మర్ సురేష్ ట్యాంకును ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.పార్థసారథి మాట్లాడుతూ బసాపురం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం అత్యంత ఆవశ్యకమని ఎమ్మెల్యే పార్థసారథి తెలిపారు, ఎందుకంటే ఉన్న ట్యాంకు శక్తివంతంగా పనిచేయలేకపోవడం, ఆదోని పట్టణంలో పెరుగుతున్న జనాభా అవసరాలను తీర్చుకోలేకపోవడం, అక్కడక్కడ లీకులు , నీటి నిలువపై నాణ్యత ప్రతికూల ప్రభావం



ఏర్పడడం ఉన్న కారణంగా వెంటనే నిర్మించాలని అధికారులు కూడా సూచించారని తెలిపారు. గత 5 సంవత్సరాల కింద ఒక వాలు పడిపోయింది . మళ్ళీ ఇప్పుడు ఒకవాలు పడిపోయింది ఎన్నిసార్లు ఇలా దాన్ని రిపేరు చేయడం అసంభవం అని తెలియజేశారు. ఆదోని కి ఈ పరిస్థితి నీ చూసి బాధగా ఉందని, సాగునీరు ఎలాగో ఇవ్వలేక పోతున్నాం, కనీసం త్రాగు నీరు ఈ విధంగా ఉంటే ఎలా అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేమైనప్పటికీ కూడా ఉన్న ఎస్ ఎస్ ట్యాంకు ను రిపేరు చేసుకొని ప్రజలకు త్రాగునీరు పూర్తి స్థాయిలో అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో శివ కుమార్ రెడ్డి, యస్ సి , ఎం కేదారేశ్వర్ రెడ్డి, ఈ ఈ ఎస్ ఎన్ సత్యనారాయణ, ఈ ఈ విజయరాజు, జె ఈ రామ్మోహన్ రెడ్డి, యస్ సి పబ్లిక్ హెల్త్ అనంతపురం. సతీష్, యస్ సి పబ్లిక్ హెల్త్ అనంతపురం. ఆదోని మునిసిపల్ ఇంచార్జ్ యమ్ ఈ చలపతి. మున్సిపల్ ఛైర్మన్ మరియు కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్లు రద్దు అయ్యేంతవరకు పోరాటం..

**కర్నూలు,జులై09, ప్రభాతవార్త ప్రతినిది :**

తీసుకువచ్చిన లేబర్ కోడ్లు రద్దు అయ్యేంతవరకు కార్మిక వర్గం పోరాడుతుందని కార్మిక సంఘాల నాయకులు హెచ్చరించారు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా కర్నూలు నగరంలో స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయం నుండి రాజు విహార్ సెంటర్ మెడికల్ కాలేజ్ మీదుగా కలెక్టర్ ఆఫీస్ వరకు భారీ కార్మిక ప్రదర్శన నిర్వహించారు ప్రదర్శన అనంతరం కలెక్టర్ కార్యాలయం దగ్గర సభను నిర్వహించారు ఏ ఐ టి యూ సి నగర కార్యదర్శి చంద్రశేఖర్ సిఐటియు ఓల్డ్ సిటీ కార్యదర్శి విజయ్ అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి అంజిబాబు.. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ . మునేప్ప..మాట్లాడుతూ కార్మికులను కట్టు బానిసలను చేసి పెట్టుబడిదారుల సంపదను ప్రోగు చేయడానికి నరేంద్ర మోడీ 29 రకాల కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కార్డులను తీసుకురావడం జరిగిందని అన్నారు ఇప్పటికే దేశ సంపద మొత్తం బడా పెట్టుబడిదారులు స్వాధీనం చేసుకుంటున్న టువంటి పరిస్థితి నెలకొందని ఆయన విమర్శించారు ఒక్క శాతంగా ఉన్న పెట్టుబడిదారులు 23 శాతం లాభాలను సొంతం చేసుకుంటున్నారని దేశ సంపదలో 40 శాతం బడా పెట్టుబడిదారు చేతుల్లో ఉందని విమర్శించారు కిందిస్థాయి 50 శాతం పేద ప్రజలు ఒక్క శాతం దేశ సంపదను అనుభవిస్తున్నారని అన్నారు ఒక మనిషి ఆరోగ్యంగా ఉండాలి అంటే 2700 కిలో క్యాలరీల శక్తిని తీసుకోవలసి ఉందని నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దాన్ని 2320 తగ్గించాడని కానీ



దేశంలో 2280 కిలో క్యాలరీల శక్తిని మాత్రమే తీసుకుంటున్నట్లు అధ్యయనాలు తెలియజేస్తున్నాయని తెలిపారు కిందిస్థాయి పేద ప్రజలు కేవలం 1660 కిలో కేలరీల శక్తిని మాత్రమే తీసుకుంటున్నారని అన్నారు పేదలు మరింత పేదలుగాను ధనవంతులు మరింత ధనవంతులు గాను మారే విధంగా నరేంద్ర మోడీ విధానాలు ఉన్నాయని విమర్శించారు లేబర్ కోడ్లు కనుక అమలు అయితే కనీసం సంగం పెట్టుకునే హక్కు కూడా కోల్పోతామని డిమాండ్ నోటీసు ఇవ్వడానికి కూడా అర్హత లేని పరిస్థితి ఏర్పడుతుందని సామాజిక భద్రత కరువవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కావున లేబర్ కోడులను రద్దు చేసేంత వరకు పోరాడాలని పిలుపునిచ్చారు ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మునెప్ప మాట్లాడుతూ నరేంద్ర మోడీ తెచ్చిన లేబర్ కోట్లు కార్మికులకు తీవ్రమైన నష్టాన్ని కలుగజేస్తున్నాయని అన్నారు లేబర్ కోట్లను అడ్డుకోవడానికి పోరాటాలు మాత్రమే మార్గమని తెలిపారు శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ నిర్మల్ గారు మాట్లాడుతూ స్కీం వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని కోరారు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు మహిళలను రాత్రిపూట పని చేయించడం సరైన విధానం కాదని అన్నారు ఏ ఐ టి యు సి రాష్ట్ర కార్యదర్శి లలిత గారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా లక్షలాదిమంది శ్రామిక మహిళలు ఈరోజు సమ్మెలో పాల్గొంటున్నారని తెలిపారు స్కీం వర్కర్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని విమర్శించారు స్కీమ్ వర్కర్ల హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు ఏఐబిఈ ఏ రాష్ట్ర నాయకులు నాగరాజు జనరల్ ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రఘుబాబు గారు ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు హనుమంత రెడ్డి గారు ఎల్ఐసి యూనియన్ కార్యదర్శి సునియా కుమార్ గారు బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రామరాజు గారు ఆదినారాయణ గారు బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా( త్రీ)నాయకులు రాజశేఖర్ గారు ఐఎఫ్టియు నాయకులు తిరుపాల్ గారు నాగన్న గారు సిఐటియు నగర కార్యదర్శి సాయిబాబు గారు ఏఐటియుసి నగర అధ్యక్షులు వెంకటేష్ గారు కృష్ణారెడ్డి ఈశ్వర్ రెడ్డి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పులగంమద్దిలేటి ఏసన్న శివ పాల్గొని ప్రసంగించారు ఈ కార్యక్రమంలో సిఐటియు సుధాకర్ రప్ప రామకృష్ణ ఏసు ఏఐటీయూసీ నాయకులు రామాంజనేయులు రేణుక అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు రేణుకమ్మ బాల దుర్గమ్మ ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షులు పార్వతమ్మ చౌడేశ్వరి రుక్మిణిఏ సి ఐ టి యు జిల్లా నాయకులు గోపాల్ తదితరులు పాల్గొన్నారు

# ఎన్‌డిఏ ప్రభుత్వంలో ప్రజల వద్దకే.. సంక్షేమ పథకాలు

**ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం, అర్హులైన లబ్దిదారులకు అందించడమే ధ్యేయం : ఎంఎల్ఏ బుడ్డా**

**ఆత్మకూరు, జూలై09,ప్రభాతవార్త:**

రాష్ట్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏడాది పాలనలో ప్రజలకు ఇచ్చిన సంక్షేమ పథకాలను నేరవేర్చి అర్హులైన లబ్దిదారులకు కావాల్సిన సంక్షేమ ఫలాలు అందించే విదంగా ప్రత్యేకొ చొరవ తీసుకున్నామని శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి పేర్కొన్నారు. బుదవారం పట్టణంలోని 5వ వార్డులో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం చేపట్టారు. ముందుగా వార్డు ప్రజలు టిడిపి నాయకులు, కార్యకర్తలు, పెద్దఎత్తున్న ఆహ్వానం పలికారు. ఇంటింటికి తిరుగుతూ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఆనారోగ్యంతో భాదపడుతున్న కుటుంబాలను పరామార్శించి వారికి ఆ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తానని భరోసా కల్పించారు.తల్లికి వందనం క్రింద తల్లుల ఖాతాలో డబ్బులు జమ చేసిన



మైనార్టీ పిల్లలు ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డికి గులాబి పూష్పాలతో ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గంలో అన్ని సామాజిక వర్గాల ప్రజలకు సమన్వయం చేసే విదంగా ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు చేరవేసే విదంగా ఎన్‌డిఏ ప్రభుత్వం ముందుకు వెళ్తొంది. ఈనేపథ్యంలోనే పట్టణంలో 5వ వార్డు పరిధిలో నెలకొన్న ప్రజా సమస్యలను ఎంఎల్ఏ అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ సంక్షేమం, అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న ఎన్‌డిఏ ప్రభుత్వంలో ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లు, నూతన రేషన్‌కార్డుల, దీపం పథకంతో పాటు సూపర్‌సిక్స్ సంక్షేమ పథకాలు ప్రభుత్వం అమలు చేసుకుంటూ వెళ్తొందని ప్రజలకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష, మైనార్టీ సీనియర్ నాయకులు పఠాన్ నాగూర్‌ఖాన్, ఖాజామొద్దిన్, సద్దాం, ముత్తు, జలీల్, న్యామత్, షావుద్దిన్, అన్సర్, పెయింటర్ రఫీక్, మునీర్, పిరోజ్, టపల్ అస్రఫ్‌అలీ, వాకిటి శ్రీనివాసులు, అమ్రుల్లా, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గోన్నారు.

# శ్రీశైలం ఉద్యోగుల వసతి నిర్మాణ పనులు పరిశీలన

**శ్రీశైలంప్రాజెక్టు, జులై09,ప్రబాతవార్త**

శ్రీశైలం ఉద్యోగుల కొరకు సుండ ి పెంటలో ఏర్పాటు చేసిన వసతి నిర్మాణ పనులను గురువారంనాడు శ్రీశైల దేవస్థానం ఈఈ నరసింహరెడ్డి తమ సిబ్బంది అయిన ఏఈఈ ప్రణయ్, స్థపతి జవహర్‌తో కలసి పనులను పరిశీలన చేసారు.ఈ నేపథ్యాంలోనే గుత్తేదారులు చేస్తున్న పనుల తీరు తేన్నులను స్వయనా పరిశీలించి



అడిగితెలుసుకున్నారు.ఉద్యోగుల వసతి పనులు చివరి దశలో ఉండగా,రోడ్డు ముందు బాగంలో జరుగుతున్న ముఖద్వారం పనులు తీరును గమనించి పలు సూచనలు చేసారు.అదే విధంగా రహదారి రోడ్డు పనులు కూడా వీలైనంత త్వరలోనే టెండర్లు పిలువనున్నటు ్ల తెలిసింది.పనుల నాణ్యతలో రాజీ లేకుండా,సకాలంలో గుత్తేదారులు పనిచేయాలని చెప్పారు.

# చంద్రబాబువి మోసపూరిత హామీలు..

- అక్రమ కేసులకు భయపడొద్దు
- స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి
- మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి



**మంత్రాలయం, జూలై09, ప్రభాతవార్త;**

ఎన్నికల హామీల్లో చంద్రబాబువి మోసపూరిత హామీలతో ప్రజలను మోసం చేసి గద్దెనెక్కారని వైఎస్సార్సీపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎస్.వి.మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని రాంపురం గ్రామంలో నియోజకవర్గసా ్థయి విస్తృత స్థాయి సమావేశం మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి టీటీడీ మాజీ సభ్యుడు వై.సీతారాంరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్‌రెడ్డి, మహిళా నాయకురాలు శశికళ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలే నా బలం అని, వారికి ఎల్లప్పుడూ మా కుటుంబం సేవలు చేస్తుందన్నారు. కార్యకర్తలు ఎవరూ కూడా టీడీపీ వారికి భయపడొద్దని, వారు పెట్టే అక్రమ కేసులకు బెదరొద్దన్నారు. పార్టీ పటిష్టత కోసం కార్యకర్తలు, నాయకులు గ్రామంలో ప్రతి ఇంటికెళ్లి చంద్రబాబు చేసిన మోసాల గురించి వివరించాలని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎనిన్కల్లో పార్టీ కార్యకర్తలు, నాయకులు కలిసి పని చేసి విజయం సాధించాలని పిలుపునిచ్చారు. మంత్రాలయం నియోజకవర్గంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా విజయం రాంపురంరెడ్డి సోదరులేదనని తెలిపారు. జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్‌రెడ్డి మాట్లాడతూ బాబు షూరిటీ మోసం గ్యారంటీ అనే కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. జేఎస్పీ నాయకుడు పవన్‌కళ్యాణ్ ఒక జోకర్ లాంటివాడని, ఎప్పుడు ఏం మాట్లాడతాడో ఆయనకు క్లారిటీ ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మంత్రాలయం మండల కన్వీనర్ భీమిరెడ్డి, ఇన్‌చార్జి విశ్వనాథరెడ్డి, మురళిరెడ్డి, బెట్టన్నగౌడ్, కంపాడు పురుషోత్తంరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, ఏకాంభరెడ్డి, బూదూరు మల్లికార్జునరెడ్డి, ఐరన్‌గల్ శ్రీనివాసరెడ్డి, కల్లుదేవకుంట రఘునాథ్‌రెడ్డి, అడ్వకేట్ గురురాజాస్వామి, ప్రహ్లాద ఆచారి, సర్పంచ్ భీమయ్య, వైస్ ఎంపీపీ రాఘవేంద్ర, సూగూరు యజేంద్రరెడ్డి, సర్పంచ్ రామాంజనేయులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర నిర్మాణంలో అందరు భాగస్వాములు కావాలి

–బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్

**నంద్యాల, జూలై 9, ప్రభాతవార్త ప్రతినిధిః**



ప్రపంచ దేశాల్లో భారతదేశం అభివృద్ధిలో పయనిస్తు వెలుగులు నింపుతుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పేర్కొన్నారు. రాష్ట్ర బిజెపి అద్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా విజయవాడలో ఏర్పాటు చేసిన సమావేశానికి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, అధ్యక్షులు కార్యకర్తలు హాజరయ్యారు. నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు పాల్గొని ర్యాలీలో డప్పు వాయిస్తు, చిందులు వేసి కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. బిజెపి జెండా పట్టుకొని జై శ్రీరాం భారతమాతకు జై అంటూ నినాదాలు చేశారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ఊరేగింపుగా తీసుకెళ్లడంతో అభిమానులు, కార్యకర్తల కేరింతలు, పూలవర్షం భారీ పూలమాలలు వేసి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన ప్రసంగిస్తు ప్రపంచ దేశాల్లో భారతదేశం అభివృద్ధితో వెలుగులు నింపుతుందన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత ్వంలో కూటమి ప్రభుత్వంలో మూడు పార్లమెంటు స్థానాలు 8 అసెంబ్లీ స్థానాలు సాధించిందన్నారు. పెద్దలు పురంధేశ్వరీ వివిధ దేశాల్లో తిరిగి భారతదేశం ఔనత్యాన్ని తెలియజేస్తు దౌత్యం, వ్యాపార పరంగా భారతదేశం శక్తిశాలి అని నిరూపిస్తు రూ.30 వేల కోట్ల ఎక్స్‌పోర్టు సాధించారన్నారు. త్వరలో జరిగే సంస్థాగత ఎన్నికలను దృష్టిలోపెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబుతోచర్చించి బిజెపికి తగిన సీట్లు సాధించుకొని తమ అభ్యర్థులను గెలిపించుకోవడానికి అందరి సహకారం కావాలన్నారు. అధిష్టానం ఏవరికి సంస్థాగత ఎన్నికల్లో సీట్లు కేటాయించినా జిల్లా అధ్యక్షుల సహకారంతో ప్రతి అభ్యర్థి విజయానికి కృషిచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో పలువురు నాయకులు ప్రసంగించారు.

# యువకుడు.. ఆత్మహాత్య

**నందికొట్కూరు, జూలై 9,ప్రభాతవార్త:**

బ్రాహ్మణకొట్కూరు పోలీసు స్టేషన్ పరిధిలోని శాతనకోట గ్రామానికి చెందిన షేక్ ఇస్మాయిల్(29)అనే యుకుడు బుధవారం ఆత్మహాత్యకు పాల్పడడ్డాడు. మృతునికి ఆత్మకూరు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన ఫైజూన్ తో ఐదు ఏళ్ళ క్రితం వివాహాం జరిగింది. అయితే ఇటీవలే తరుచుగా భార్యభర్తల మధ్య గొడవలు జరగడంతో అతని భార్య పుట్టింటికి వెళ్ళిందని స్తానికులు తెలిపారు.భార్య రాకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురైన ఇస్మాయిల్ తన ఒంటిపై పెట్రోలు పోసుకొని నిప్పంటిచుకొని ఇంటి నుండి కేకలు పెడుతు రోడ్డు ఎక్కడంతో స్తానికులు గమనించి మంటలను ఆర్పివేసి 108లో అంబులెన్స్‌లో కర్నూలు వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతు మృతి చెందినట్లు స్తానికులు తెలిపారు. మృతుని భార్య, ఇద్దరు సంతానం కలరు.